RNI NO : APTEL/2013/54450

**నగరనిజం**
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 91 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 23 సోమవారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## బిఆర్ఎస్ హయంలో చినుకులు పడితే రైతుల ఖాతాలో డబ్బులు జమయ్యేవి

- నేడు కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తుంది
- మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





మహేశ్వరం జూన్ 22 (నగరనిజం). :కల్లబొల్లి మాటలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తుందని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. మహేశ్వరం మండల పరిధిలోని మన్ సాన్ పల్లి గ్రామానికి చెందిన మర్యాద రాఘవేందర్ రెడ్డి తిరిగి సొంతగూటికి చేరడానికి బారిబహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మర్యాద రాఘవేందర్ రెడ్డి కి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆమే సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర పరువు తీస్తున్నాడని ఆమె మండిపడ్డారు. బిఆర్ఎస్ హయంలో రైతు బందు నిధులు వర్షం చినుకులు పడితే చాలు రైతుల ఖాతాలలో డబ్బులు టక టక పడేదని ఆమె కొనియాడారు. కరోనా కరువు కాలంలో సైతం రైతులకు రైతుబంధు యధావిధిగా వేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కిందని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి మాటలకు హామీలకు ఎలాంటి పొంతన లేకపోవడం ప్రజలు అయోమానికి గురవుతున్నారని ఆమె ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలన రావాలంటున్నారని ఆమె అన్నారు. పార్టీలో చేరిన మర్యాద రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సమస్యలు పరిష్కారానికి కేవలం సబితా ఇంద్రారెడ్డితోనే సాధ్యమైతుందని ఆయన కొనియాడారు. తన పట్ల నమ్మకంతో ప్రజల పక్షాన పోరాడాలనే సంకల్పంతోనే బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్, మంచే పాండు యాదవ్, సబవత్ లచ్చా నాయక్, కర్రోల చంద్రయ్య, ఎంఎ సమీర్, సామ జాన్ రెడ్డి, వరకల యాదగిరి గౌడ్, మునగపాటి నవీన్, ఎంఏ ఆదిల్, కాడేమోని ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నార్మల్ భాస్కర్



హైద్రాబాద్ జూన్ 22 (నగరనిజం న్యూస్)బీగ్రేటర్ హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మికి కన్స్ట్రక్షన్ అధినేత నార్మల్ భాస్కర్ జూబ్లీహిల్స్ లో గల ఆమె నివాసం లో కలిసి పులా గుచ్ఛ ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అందరికి స్వీట్ పంచి పెట్టారు. ఈ సందర్బంగా రానున్న జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు సమాలోచనలు జరిపారు. కాంగ్రెస్ పార్టీ ఏ అభ్యర్థిని నిలబెట్టిన మా కన్స్ట్రక్షన్ రంగం తరపున పూర్తి సహాయ సహకారాలు అందించి భారీ మెజారిటీతో నియోజకవర్గంలోలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్ బిల్డర్, రమేష్ ,నరేష్, రాజు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



మహేశ్వరం, జూన్ 22, (నగరనిజం)కల్వకోల్ గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా కొండని కుమార్, ఉపాధ్యక్షులుగా పెంజర్ల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా బక్కని సిద్దులు ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కమిటీ వచ్చే నెల ఏడో తేదీన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామంలోని పెద్దలను కలుపుకొని పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొండని లక్ష్మణ్, తిరుమల యాదయ్య, ఆశపల్లి శంకరయ్య కొండని మహేందర్ కొండని శేఖర్, తిరుమల సుధాకర్ పెంజర్ల రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



రాయికల్ జూన్ 22( నగర నిజం) జగిత్యాల్ జిల్లా రాయికల్ మండల కేంద్రంలో ని స్థానిక గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లురి లక్ష్మణ్, మాజీ మంత్రి టీ జీవన్ రెడ్డి చిత్రపటాలకు ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... జగన్నాథ్ పూర్, బోర్నపల్లి గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి గిరిజనుల దశాబ్ద కల నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## పివిఆర్ అసోసియేట్ కార్యాలయాన్ని ప్రారంబించిన మాజీ మేయర్ అమర్ సింగ్

- కార్యక్రమంలో పాల్గొన్న బైటింటి ఈశ్వర్ రెడ్డి,పి వి ఆర్ యజమాని వెంకట్ రెడ్డి




మేడిపల్లి,జూన్,22,(నగరనిజం న్యూస్): అతి తక్కువ ధరలలో ప్లాట్లను విక్రయించడం,కష్టమర్ల అభిరుచికి తగినట్లుగా ఇండ్లను నాణ్యతతో నిర్మించి, ప్రజల అభిమానాన్ని చూరగొని దినదినాభివృద్ధి చెందాలని పీర్జాదిగూడ నగర మాజీ మేయర్ అమర్ సింగ్ అన్నారు.ఈ మేరకు ఆదివారం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయిప్రియ కాలనీ, రోడ్ నెంబర్ 3 లో నూతనంగా ఏర్పాటు చేసిన పివిఆర్ అసోసియేట్ కార్యాలయమును మాజీ మేయర్ అమర్ సింగ్ ముఖ్య అతిథిగాహాజరై రిబ్బన్ కట్ చేసిఘనంగాప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుబైటింటి ఈశ్వర్ రెడ్డి, పివిఆర్ అసోసియేట్ యజమాని వెంకట్ రెడ్డి, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల కోసం నూతన పథకం వికలాంగుల స్వయం సమృద్ధి కోరుతూ నూతన పథకం





మొయినాబాద్, జూన్ 21 (నగర నిజం): ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ వికలాంగుల ఆత్మ బంధువులు. వికలాంగుల కోసం నూతన పథకం వికలాంగుల స్వయం సమృద్ధి కోరుతూ నూతన పథకం ప్రవేశపెట్టి వికలాంగులకు తీపి కబురు అందించిన ఎస్సీ, ఎస్టి, మైనారిటీ, వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ అన్నగ కి సమస్త వికలాంగుల తరపున జిల్లా వికలాంగుల సమాఖ్య తరపున ధన్యవాదములు జిల్లా వికలాంగుల సమాఖ్య అధ్యక్షుడు వి. నరసింహ చారి సెక్రటేరియట్ కార్యాలయంల బాధ్యతల ను స్వీకరించిన ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ మొదటి రోజే క్షణాల్లోపల వికలాంగులు స్వయం సమృద్ధి సాధించడం ఏకైక లక్ష్యంగా 2367 వికలాంగుల స్వయం సహాయక సంఘాలకు 3 కోట్ల 55 లక్షల ను కేటాయిస్తూ సంతకం చేశారు, దీనితోపాటు వికలాంగుల వ్యక్తిగత స్వయం సమృద్ధి సాధించేలా 844 మంది వికలాంగుల కి లబ్ధి జరిగేలా 5 కోట్లు మంజూరు చేస్తూ సంతకం చేశారు. ఇది నిజంగా వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపే పథకం, బాధ్యతలు స్వీకరించిన వెంటనే వికలాంగుల కోసం నూతన పథకం ప్రవేశపెట్టి సి.ఎం. రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు అట్లూరి లక్ష్మణ్ వికలాంగులకి ఆత్మ బంధువులు అయ్యారు పెద్దన్న పాత్ర పోషించారు.ఈ సందర్భంగా సమస్త వికలాంగుల తరపున సి.ఎం. రేవంత్ రెడ్డి కి, శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. జిల్లా వికలాంగుల సమాఖ్య ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ సార్ ని కలిసి దివ్యాంగులకు వికలత్వం నిర్ధారణకై యు డి ఐ డి సదరం క్యాంపులను కొండాపూర్ హాస్పిటల్ నందు యధావిధిగా కొనసాగించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. రంగారెడ్డి జిల్లాలోని వికలాంగుల అందరూ గాంధీ హాస్పిటల్ కు వెళ్లడానికి సిటీలోని ట్రాఫిక్ దృశ్య ప్రయాణ దూర వ్యత్యాసం ఉన్నందున చాలా ఇబ్బంది అవుతుందని అందుకు గత గత 15 సంవత్సరాల నుండి నడుస్తున్న కొండాపూర్ జిల్లా ఆసుపత్రి యందు యూ డి ఐ డి సదరం క్యాంప్ ను యధావిధిగా కొనసాగించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అందుకు కమిషనర్ స్పందిస్తూ వికలాంగులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు కొండాపూర్ జిల్లా ఆసుపత్రి యందు క్యాంపును యధావిధిగా కొనసాగించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెల్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యా మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ కార్యక్రమంలో ఇతర వికలాంగుల సంఘాల నాయకులు గోవర్ధన్ మరియు సురేష్, జిల్లా కోశాదికారి ఎస్. జంగయ్య, కార్యదర్శి ఇ. సునీత పాల్గొన్నారు.

## హిమాయత్ నగర్ గ్రామంలో స్కూల్ టీచర్ సమైక్యా (ఎస్టిఎఫ్) తెలంగాణ ఉపాధ్యాయుల సమావేశం



మొయినాబాద్,జూన్ 22 (నగర నిజం): ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర ఎస్టిఎఫ్ అధ్యక్షులు యూ. పోచయ్య అన్నారు. ఆదివారం హిమాయత్నగర్ సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో స్కూల్ టీచర్ సమైక్యా (ఎస్టిఎఫ్) తెలంగాణ ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నెపల్లి పాఠశాలలో పని చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఎస్టిఎఫ్ అధ్యక్షులు యూ. పోచయ్యకు ఓడీ సౌకర్యం లభించడంతో ఆయనకు ఆ సంఘం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూ.పోచయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధాయ్యుల సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషిగా పని చేస్తున్నానన్నారు. ఉపాధ్యాయులు సమస్యలు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న బిల్లులు, డీఏలు ఇతర సమస్యలపై ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తామని ఉపాధ్యాయుల ఐక్యత వర్ధిలేలాల కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం మన లక్ష్యంగా పాఠశాలలను అభివృద్ధి చేసుకుందామన్నారు. జిల్లాలోని ఆయా మండలాల శాఖల వక్షాన వారిని అభినందిస్తు సన్మానించడం ఆయన ఎంతో గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. ఏదిఏమైనా ప్రభుత్వ వరంగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు వి.గోపాల్, ప్రతినిధులు విఠల్, రమేష్, రాంచంద్రయ్య, రాంచందర్, నర్సింహులు, లక్ష్మీనారాయణ, దిలీప్, భగవత్ గీత, రాజారావు, మొయినాబాద్ మండల అధ్యక్షుడు వి.సుధాకర్, వెంకటస్వామి, రజిత, సంతోష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులు అరికట్టాలి -మాలల చైతన్య సమితి-



జూన్ 22,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూలె కేశవులు మాట్లాడుతూ తమ పిల్లలను కార్పోరేట్ విద్యను చదివించి మంచి ప్రయోజకులను చేయాలని ప్రవేట్ కాలేజీ స్కూళ్లలో జైన్ చేపిస్తే ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం అధిక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతూ విద్యను వ్యాపారంగా మార్చుకున్నారు.అంతే కాకుండా హైకోర్టు ఆదేశాలను ఉల్లంగించడంతోపాటు ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి ప్రైవేటు విద్యాసంస్థలలో బుక్స్,టై,బెల్టులు స్వయంగా విద్యార్థులకు విక్రయిస్తూ అధిక లాభాలు పొందుతున్నారు.ప్రైవేటు విద్యాసంస్థల యజమానిపై రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్య అధికారి డిఇఓ సంబంధిత అధికారులు ప్రతి కాలేజీలలో స్కూళ్లలో తనిఖీలు చేసి ఫీజులు బుక్స్ టై బెల్టులు విద్యాసంస్థల యాజమాన్యం విక్రయించకుండా కఠినంగా చర్యలు తీసుకొని ఫీజుల కోసం అధిక విద్యార్థుల అడ్మిషన్ చేసి విద్యాసంస్థలలో అరకొర మౌలిక వసతులు కల్పించడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.బుక్స్ టై బెల్టులు కొందరు ప్రైవేటు బుక్ సెంటర్ల ఓనర్ తో కుమ్మక్కై అధిక లాభాలకు విక్రయిస్తున్నారు.మన దేశంలో కుల,మత,ధనిక,పేద తేడా లేకుండా అందరికీ సమాన నాణ్యమైన విద్య అందించి ప్రభుత్వ విద్య సంస్థలను అభివృద్ధి చేయాలంటే ప్రైవేటు విద్యాసంస్థలను రద్దు చేయాలి.ఆ దిశగా పాలకవర్గాలు ఆలోచించి చర్యలు తీసుకోవాలని మాలల చైతన్య సమితి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పత్తి యాదయ్య,మంత్రి వెంకట్రాములు,గాజుల యాదగిరి, ఇమ్మడి సైదులు,నరసింహ, నిరంజన్ ,కృష్ణయ్య,చెన్నయ్య కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసేది కమ్యూనిస్టులే...

- నీతికి, నిజాయితీకి మారుపేరు కమ్యూనిస్టు పార్టీ
- కులాలు, మతాల పేరుతో విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్
- తులేకలాన్ లో సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులు





ఇబ్రహీంపట్నం, జూన్ 22 ( నగరనిజం ) : ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసేది కమ్యూనిస్టులు మాత్రమేనని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాడిగళ్ళ భాస్కర్ అన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామస్థాయి రాజకీయ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు హాజరైన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కాడిగళ్ళ భాస్కర్ భారత కమ్యూనిస్టు ఉద్యమం -సీపీఐ(ఎం) విశిష్టత అంశంపై క్లాస్ బోధించారు. భారత స్వాతంత్రం కోసం వీరోచితంగా పోరాడింది కమ్యూనిస్టులేనని తెలిపారు. కాంగ్రెస్ కంటే ముందుగానే దేశానికి స్వరాజ్యం కావాలని బ్రిటిష్ రాజ్యం పోవాలని డిమాండ్ చేసింది కమ్యూనిస్టులేనని తెలిపారు. భారత రాజకీయాలలో కమ్యూనిస్టులు లేని చరిత్ర లేదన్నారు. భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపింది కమ్యూనిస్టులేనన్నారు. ఆ పోరాటంలో పేద ప్రజలకు దున్నేవానికి భూమి అంటూ 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచారని గుర్తు చేశారు. నీతికి నిజాయితీకి మారుపేరుగా కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో సీపీఐ(ఎం) పాత్ర గణనీయమన్నారు. అతివాద మితవాద పెడధోరణిల నుండి కమ్యూనిస్టు ఉద్యమాన్ని రక్షించింది సీపీఐ(ఎం) పార్టీ మాత్రమే అన్నారు. నేడు బూర్జువా భూస్వామి ప్రభుత్వాలు కార్పొరేట్ విధానాలను అవలంబిస్తూ పారిశ్రామికవేత్తలకు మేలు కలిగిస్తున్నారని, పేద ప్రజలపైన అనేక భారాలు మోపుతున్నారని అన్నారు. దేశరక్షణ నేడు కమ్యూనిస్టులపైనే ఆధారపడి ఉందన్నారు. మతం పేరుతో కులం పేరుతో దేశంలో విద్వేషాలను వైశ్యామ్యాలను బీజేపీ పెంచి పోషిస్తున్నది అన్నారు. భారత లౌకిక రాజ్యాంగాన్ని మతరాజ్యాంగం మార్చే కుట్రతో బీజేపీ పనిచేస్తుందన్నారు. మతోన్మాదా కార్పొరేట్ విధానాలతో దేశ సార్వభౌమత్వానికి నష్టం కలిగిస్తున్నారన్నారు.

- **జిల్లా స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి**

సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ఈనెల 24 నుచి 26వరకు బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. సామెల్ తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు పార్టీ శ్రేణులు హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.జగదీష్, మండల కార్యదర్శి సీహెచ్.బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు డి కిషన్, పి.జగన్, మండల కమిటీ సభ్యులు డి.గణేష్, గ్రామ కార్యదర్శి బి.రమేష్, సీనియర్ నాయకులు యెర్నాగి రవీందర్, శాఖ కార్యదర్శులు డి.భాస్కర్, బి.స్కైలాబ్, డి.అశోక్, మహేష్, ప్రభాకర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా ఇవ్వకుంటే రణరంగమే

- జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి
- ఊరూరా రైతు ఉద్యమానికి శ్రీకారం
- తులేకలాన్ లో పెద్ద ఎత్తున రైతుల ఆందోళన
- సీఎం దిష్టి బొమ్మను దగ్ధం చేసిన రైతులు
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు





ఇబ్రహీంపట్నం, జూన్ 22 ( నగరనిజం ) : రెండు లక్షల కుటుంబాలకు రైతు భరోసా ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నడం సిగ్గుచేటని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి మండిపడ్డారు. రైతు భరోసా ఇవ్వకుంటే రైతు ఉద్యమం రణరంగంగా మారుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతు భరోసా ఎగబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆ గ్రామ రైతులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేసి, సియం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ... ఊరూరా రైతు ఉద్యమానికి శ్రీకారం చుట్టామని ప్రభుత్వం రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసేవరకు పోరాడుతామని చెప్పారు. శివారు ప్రాంతాల్లో రైతు భరోసా నిలిపివేయడంతో రంగారెడ్డి జిల్లాలో 60 వేల కుటుంబాలకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతు కంట కన్నీరు పెట్టిస్తున్న రేవంత్ సర్కార్ కు తగు సమయంలో తగిన గుణపాఠం చెప్పడానికి రైతన్నలు ఎదురుచూస్తున్నారని చెప్పారు. రెండు పంటలకు కాదు మూడు పంటలకు పంట పెట్టుబడి, ఎకరాకు ఏడాదికి 15 వేలు, రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఎకరాకు 15 వేలు, వ్యవసాయ కూలీలకు, ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 12 వేలు, అన్ని పంటలకు క్వింటాలుకు 500ల సబ్సిడీ తదితర హామీలను గత ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో గుప్పించిన కాంగ్రెస్ పార్టీ వాటిని తుంగలో తొక్కిందని విమర్శించారు. కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు డబ్బులు ఆపలేదని, ఊరూరా కొనుగోలు కేంద్రాలు కూడా పెట్టి రైతుల పంటలను కొనుగోలు చేసిందని ఆయన గుర్తుచేసారు. రైతుబంధు కేసీఆర్ ను వదులుకొని రాబందు కాంగ్రెస్ ను తెచ్చుకొని తప్పు చేశామని రైతులు ఆవేదన చెందుతున్నారని చెప్పారు. అనంతరం మాజీ ఎంపీపీ కృపేష్, మండల పార్టీ అధ్యక్షుడు బుగ్గరాములు మాట్లాడుతూ... మిగిలిన మండలాల్లో కూడా రైతులకు సరిగా డబ్బులు రావడం లేదన్నారు. వ్యవసాయయోగ్యమైన భూమికి మొత్తం వేస్తామన్నవారు కనీసం సాగుచేసిన దానికి కూడా డబ్బులు మొత్తం ఇవ్వడం లేదన్నారు. రైతులను మోసం చేయడం మానుకోకుంటే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆందోళనలో జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి, ఎంపి పటేల్ గూడ సొసైటీ చైర్మన్ మంచిరెడ్డి మహేందర్ రెడ్డి, మండల రైతుబంధు అధ్యక్షుడు మొద్దు అంజిరెడ్డి, మాజీ సర్పంచులు చిలుకల యాదగిరి, కొంగర బీరప్ప, యువజన విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు జెర్కోని రాజు, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు యాదగిరి, రైతు నాయకులు యెర్నాగి యాదయ్య, సామ జంగారెడ్డి, బండ అంజయ్య, బాకారం మల్లారెడ్డి, జక్కుల మల్లయ్య, హనుమండ్ల ఆంజనేయులు, జక్కుల వెంకటేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి బాల్యమిత్రుల చేయూత



ఇబ్రహీంపట్నం, జూన్ 22 (నగరనిజం) : యాచారం మండలం అయ్యవారిగూడ గ్రామానికి చెందిన కొప్పు అశోక్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. మృతి చెందిన అశోక్ విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు 2001%-%2002 పదవ తరగతి బ్యాచ్ తన స్నేహితుడు కుటుంబానికి తమ వంతు ఏమైనా సహాయం చేయాలి పూనుకున్నారు. స్నేహమంటే బ్రతికుండగా చటపటలేసుకొని తినడం కాదు స్నేహితులు మరణించిన తర్వాత కూడా తన కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకున్న బాల్యమిత్రులు తమతో పాటు చదువుకున్న మిత్రులందరిని కలుపుకొని తోటి స్నేహితుడైన అశోక్ కుటుంబ సభ్యులకు అక్షరాల రూ.1 లక్ష రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించారు. భవిష్యత్తులో కూడా తమ పిల్లల చదువుల విషయంలో ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నారని వారికి ధైర్యాన్ని కల్పించారు. తమ బ్యాచ్ లో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా సహాయం చేయడంలో ముం%౫

# ఘనంగా కోటి పార్థివ లింగార్చన మహోత్సవం



హైద్రాబాద్ జూన్ 22(నగరనిజం న్యూస్) సికింద్రాబాద్ సిక్ విలేజ్ శివాలయములో శ్రీ వాసుదేవ సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీ సౌభాగ్యవతి శారద రాజేశ్వర్ దంపతుల ఆధ్వర్యంలో శ్రీ లలితా మహిళా సత్సంగ్, శ్రీ రాజరాజేశ్వరి మహిళా మండలి, బతుకమ్మ మహిళా మండలి సహకారము తో కోటి పార్థివలింగార్చన మహోత్సవము అత్యంత వైభవముగా జరిగినది . ముందుగా దీపారాధన, కలశస్థాపన ,గణపతి ,గౌరీపూజ ,నవగ్రహ ఆరాధన ,మరియు భక్తులు పుట్టమన్ను చేత 108 పార్థివ లింగములు చేసి ఆ శివలింగాలకు పంచామృత అభిషేకము రుద్రాభిషేకము, భస్మార్చన ,పుష్పార్చన ,బిల్వార్చన, ధూప దీప నైవేద్యములతో పూజ చేసిరి. శ్రీ వాగ్దేవి సంస్కృత భారతి మరియు బాసర శివయోగి నిర్మల అంబయ్య సిద్ధాంతి సిద్ధా శ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు శివ శ్రీ నిర్మల అంబికానాథ శర్మ పూజాది కార్యక్రమములు చేయించిమాట్లాడుతూ బాసర క్షేత్రంలో 12 జ్యోతిర్లింగాల దేవాలయం ఈశాన్య భాగమున కోటి పార్థివలింగ స్తూపము నిర్మించినామని అందులో కోటి (పార్థివ)శివలింగములను స్థాపన చేయ దలచినామని , కోటిలో 90 లక్షల శివలింగాలను భక్తులతో చేయించడం, స్థాపన చేయడము జరిగినదని ,ఇంకా 10 లక్షలు లింగాలు చేయవలసి ఉన్నదని మరియు ఆసక్తి గల మహిళా బృందం వారు7416770841 సంప్రదించి వారి వివరాలు తెలిపినచో పుట్టమన్ను ఉచితముగా ఇచ్చి మీతో శివలింగాలు మరియు పూజ కార్యక్రమాలు చేయించి అట్టి లింగములను కోటి పార్థివలింగ స్తూపం యందు నిక్షిప్తం చేయబడును అని శర్మతెలిపినారు.. ఈ కార్యక్రమంలో శ్రీ వాసుదేవా సత్సంగ్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మీ సౌభాగ్యవతి శారదా రాజేశ్వర్ దంపతులకు 60 సంవత్సరములు వచ్చిన సందర్భంగా ముత్యాల మాలలు మరియు నూతన వస్త్రములతో . మరియు బాసర నుండి విచ్చేసిన సరస్వతీ స్తూప పార్థివ లింగస్తుప సహిత ద్వాదశ జ్యోతిర్లింగ మందిర వ్యవస్థాపక అధ్యక్షులు శివశ్రీ నిర్మల అంబికానాధశర్మ ను నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమ నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ సాయి కరుణ దంపతులు, అంజనీ దేవి ,సరళ, ఉమా, విజయ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి

- మేడిపల్లి నూతన కమిటీని సన్మానించిన సీఐ గోవింద్ రెడ్డి



మేడిపల్లి,జూన్22(నగరనిజం):సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డిఅన్నారు.ఈ మేరకు ఆదివారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ లో మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డినిమర్యాదపూర్వకంగా కలవగా, మాజీ అధ్యక్షుడు కల్కూరి ఎల్లయ్య,మాజీ కోశాధికారి ననుబోతు రాము యాదవ్,నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ సుందర్,కోశాధికారి మరాటి మల్లేష్ లను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సీఐ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదనికొనియాడారు.విధి నిర్వహణలో పోలీసులకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎస్ సాగర్ రెడ్డి,శేరి కరుణాకర్ రెడ్డి,రావు నాగిరెడ్డి, చింత రమేష్,గుండ్లకుమారస్వామి,మరాటిమత్స్యగిరి,చిన్నం మధు తదితరులు పాల్గోన్నారు.

# నీచ రాజకీయాలకు తెరలేపిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు


- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



అక్బర్ పేట భూంపల్లి మండలం, జూన్,22,(నగర నిజం): తాళ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గడ్డం యాదగిరి మాట్లాడుతూ గోష్క మల్లేశం బేస్ మీట్ వేసి పిల్లర్స్ లేపడం జరిగింది. ఏఈ ఇందిరమ్మ ఇండ్ల ఎంక్వయిరీ కి వచ్చినప్పుడు కొంచెం బేస్మెంట్ తీసేయాల్సి వస్తుంది అలా కట్టుకుంటే ఇల్లు మంజూరు చేస్తామని తెలపడం జరిగింది. కానీ గోషిక మల్లేశం లేదు నేను అలా చేయలేను ఇలాగే కట్టుకుంటాను అని చెప్పడం తోటి అతనికి ఇల్లు మంజూరు కాలేదు. గోష్కే మల్లేశం ఇప్పటికీ కూడా ఏఈ చెప్పినట్టు ఇల్లు కట్టుకుంటే తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దీనిని బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పైన, దుబ్బాక ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పైన, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ పైన మల్లేశం తోటి ఈ విధంగా మాట్లాడించి నీచ రాజకీయాలకు తెర లేపారన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామంలో ఆరుగురికి దళితులకు, ఆరుగురికి బీసీలకు, ఒక ఓసి కి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి అందరికీ న్యాయం చేయాలని చూస్తున్న దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ పై బీఆర్ఎస్ నాయకులు చిల్లర రాజకీయాలకు తెర లేపడం వారి అవివేకానికి నిదర్శనమని తెలిపారు. గతంలో ఇదే బిఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి గ్రామానికి ఒక్క డబుల్ బెడ్ రూము ఇల్లు కూడా తీసుకురాలేదు. తాళ్లపల్లి గ్రామాన్ని పాతూరి వెంకటస్వామి గౌడ్ అభివృద్ధి చేయాలని చూస్తుంటే బిఆర్ఎస్ నాయకులు మేము చేయలేని అభివృద్ధి చేస్తుండు అతనికి మంచి పేరు వస్తుందని ఓర్వలేక పోతున్నారు అని అన్నారు. గోష్క మల్లేశం బిఆర్ఎస్ కార్యకర్త అయిన ఇందిరమ్మ ఇళ్ల నామ్స్ ప్రకారం ఇల్లు కట్టుకుంటే అతనికి తప్పనిసరిగా మా నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఇల్లు మంజూరు చేయిస్తామని, అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని గడ్డం యాదగిరి తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కొడుకు.. అవయవ దానం చేసిన తల్లిదండ్రులు





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్, 22,(నగర నిజం): గురువారం రాత్రి 9 గంటల ప్రాతంలో జగదేవ్ పూర్ పోలిస్ స్టేషన్ దగ్గర ట్రావెల్ బస్ బైక్ ను డీకొట్టడంతో బైక్ నడుపుతున్న గజ్వేల్ ప్రేజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డు కు చెందిన కాశమైన చేతన్ కుమార్, వయస్సు 23 సంవత్సరాలు తలకు గాయం కారణంగా కోమలోకి వెళ్ళడం తో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చేర్చగా..తేదీ 21 అర్ధరాత్రి బ్రెయిన్ డెడ్ తో చనిపోవడం జరిగింది. చిన్న వయసులోనే కొడుకు చనిపోవడంతో తీవ్ర బాధలో తల్లిదండ్రులు,మృతుడి అన్నలు,బంధువులు, కాలనీ వాసులు శోక సముద్రంలో మునిగారు. మృతుడి విషయం తెలిసిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ గజ్వేల్ నియోజక వర్గ ఇంచార్జ్,మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి,మాజీ వైస్ చైర్మన్ జకీయుద్దీన్, మాజీ నాచారం టెంపుల్ అధ్యక్షులు కొట్టాల యాదగిరి,గుంటుకు శ్రీనివాస్,దేశబోయిన నర్సింలు, స్థానిక వార్డ్ మాజీ కౌన్సిలర్ బొగ్గుల చందు, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా, వార్డ్ అధ్యక్షులు బాకీ స్వామి,పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు ఎండి. కరీం,మాజీ మార్కెట్ కమిటీ మెంబెర్ హనుమంత్ రెడ్డి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు,ఎర్రవాడ కరుణాకర్, ఎండి. జమీల్,బాబా,గుంటుకు రమేష్,షేర్ల నర్సింలు,గుంటుకు కుమార్, ఎండి జహీర్,ఎర్రవాడ నాగరాజు,కాశమైన మల్లేశం, ఎర్రవాడ ప్రశాంత్ మరియు కాలనికి చెందిన పెద్ద మనుషులు తదితరులు మృతుడికి నివాళ్ళు అర్పించి,ఆ కుటుంబానికి సానుభూతి, ధైర్యం చెప్పడం జరిగింది.

# బుడోఖాన్ కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

**• గజ్వేల్ సిఐ సైదా**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్,22,(నగరనిజం): బుడోఖాన్ కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ సిద్ధిపేట డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఎస్ నరేష్ మాస్టర్ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణం లోని స్మెట్ పాఠశాల లో కరాటే బెల్ట్ ఎగ్జామ్ మరియు కరాటే పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గజ్వేల్ సిఐ సైదా,స్మెట్ పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ మనీషా శివకాంత్, రావడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ సిఐ సైదా మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణ అలవడుతుందని, అందులో ఉన్న టెక్నిక్స్ సాధన చేయడం ద్వారా ముఖ్యంగా అమ్మాయిలు తన స్వీయ రక్షణ కోసం ఈ కరాటే విద్య ఎంతో ఉపయోగపడుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ కరాటే విద్య నేర్చుకోవాలి అని అన్నారు.ఇంత చిన్న వయసులో చిన్నారులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలను చూసి ఎంతో అబ్బురపడ్డారు..కరాటే మాస్టర్ ఎం నరేందర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో బ్లాక్ బెల్ట్ సిహెచ్ వంశీ టి మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదానం మహాదానం- అయిత సత్యనారాయణ




గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , జూన్,22,(నగరనిజం): నేత్ర దానం మహాదానం అని ఆర్యవైశ్య మహాసభ గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షుడు అయిత సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఆర్యవైశ్య నాయకుడు కాసం శ్రీనివాస్ మాతృమూర్తి కాసం వీరమణి అకాల మరణం చెందారు. ఈ విషయం తెలుసుకున్న అయిత సత్యనారాయణ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు కాసం వీరమణి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి అనుమతితో కంటి వైద్యుల నేతృత్వంతో నేత్రాలు సేకరించారు. ఈ సందర్భంగా అయిత సత్యనారాయణ మాట్లాడుతూ నేత్రదానం మహాదానమని మరణించిన వారి ఒకరి నేత్రాలు మరో నలుగురికి చూపు వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు పుట్టిన వారికి మరణం తప్పదు అని నేత్ర దానం,అవయవ దానం మీద అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దొంతుల సత్యనారాయణ,కొత్త శ్యాంసుందర్, ఆర్యవైశ్య నాయకులు లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడు తూముకుంట నర్సారెడ్డి ని సస్పెండ్ చేయడం సరికాదు

**• బీసీ జిల్లా అధ్యక్షులుకందూరి అయిలయ్య**



కుకునూరు పల్లి మండలం, జూన్ 22,(నగర నిజం): మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీసీ జిల్లా అధ్యక్షులు కందుకూరు ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో బి ఆర్ ఎస్ కోవర్టుగా పనిచేస్తున్నాడని పిసిసి అధ్యక్షుని కలిసి నర్సారెడ్డిని సస్పెండ్ చేయమనడం విడ్డూరంగా ఉంది ఒక రాష్ట్ర పీసీసీ స్థాయిలో అధ్యక్షులు మహేష్ గౌడ్ పార్టీ బలోపేతానికి పిలుపునిస్తే జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి తుచ్చా తప్పకుండా పాటిస్తూ నాయకులకు కార్యకర్తలను క్రమశిక్షణతో ముందుకు తీసుకువెళుతూ పార్టీని బలోపేతం చేస్తునంధుక ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతిరోజు ప్రజల మధ్య ఉంటూ ఎక్కడ కాంగ్రెస్ కార్యకర్తకు ఆపద వస్తే అక్కడ క్షణంలో వెళ్లి వాళ్ల సమస్యలు పరిష్కరిస్తున్నందుకు కెసిఆర్ ఎమ్మెల్యే గెలిచి సంవత్సరన్న అయిందని సిద్దిపేట కలెక్టరేట్ నుండి పాదయాత్ర చేసినందుకు గజ్వేల్ లో ఒక గౌరవ మంత్రి వస్తున్నాడు అంటే క్షణాల్లో కార్యకర్తలకు పిలుపునిచ్చి కార్యక్రమాలను సక్సెస్ చేసినందుకు చేస్తున్నందుకు నర్సారెడ్డిని సస్పెండ్ చేయమనడం ఒక గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జి ఉన్నందుకు ఆయన పిలుపునిస్తే ప్రతి నాయకుడు హాజరు కాక ఆయన ప్రజా బలాన్ని చూసి తట్టుకోలేక ఆయనను ఏ విధంగా మానసికంగా కావచ్చు బలహీనంగా చేయాలని ఉద్దేశంతో కోవర్ట్ గా మారింది టిఆర్ఎస్కు మీరు అని ప్రజలందరికీ తెలుసు మీకు పార్టీ మీద అభిమానమే ఉంటే కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి నర్సారెడ్డి నియోజకవర్గం ఇంచార్జి పిలుపుమేరకు కానీ మీరు పార్టీ కార్యక్రమాలకు బేకార్త్ చేస్తూ పార్టీ పిలుపును ఉల్లంఘిస్తూ ప్రజల్లో పార్టీని చులకన చేసే విధంగా చేస్తున్నటువంటి మిమ్మల్ని గజ్వేల్ నియోజకవర్గం ఇన్చార్జిగా ఉన్న ఎవరైనా పార్టీ నుండి సస్పెండ్ చేసే అధికారం ఉంది కానీ ఇటువంటి వాళ్ళను అధిష్టానం పిసిసి కార్యవర్గం చూసుకుంటుంది అని నర్సారెడ్డి పని ఆయన పార్టీ కార్యక్రమాలను ముందుకు ముందుకు తీసుకు వెళుతున్న గజ్వేల్ టైగర్ నరసన్న ఇప్పటికైనా పార్టీ కార్యక్రమాలను కలిసి వచ్చి పార్టీ కార్యక్రమాలు విజయవంతం చేయాలని చెప్పి నా యొక్క విన్నపం ఏమన్నా పార్టీలో చిన్నచిన్న సమస్యలు ఉంటే విభేదాలు ఉంటే పార్టీ పెద్దలతో కూర్చుని చర్చించి దాన్ని పరిష్కరించుకోవాలి తప్ప ఈ విధంగా చేయడం న్యాయం కాదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండలం ఏఎంసీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# గజ్వేల్ పట్టణవాసి చింతల కృష్ణకు ఆర్ టి ఐ సాధన కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా




గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్ ,22,(నగరనిజం): గజ్వేల్ పట్టణవాసి చింతల కృష్ణకు ఆదివారం రోజున హైదరాబాద్ లోని బషీర్ బాగ్ లోని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కార్యవర్గములో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్,రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని సంస్థ అభివృద్ధి కోసం నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కార్యదర్శి చింతల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో సమాచార హక్కు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల నుంచి సహకారం లభించడం లేదన్నారు. సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో ఆ వ్యక్తికి కోరిన సమాచారం అందించాల్సిన బాధ్యత ఆయా అధికారులపై ఉందన్నారు. నిర్ణీత సమయంలోపు అందించకపోతే అప్పిలేట్ అధికారికి అప్పీల్ చేసుకోవచ్చు ఇక్కడా స్పందన రాకపోతే రాష్ట్ర సమాచార చట్టం చీఫ్ కమిషనర్ కు అప్పీల్ చేసుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లోఎలైట్ హెూమ్స్ వెంచర్ ప్రారంభించిన ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి

**• ఎలైట్ హెూమ్స్ బ్రోచర్ ఆవిష్కరణ**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్ ,22,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని రింగు రోడ్డు లో సిద్దిపేట నుండి హైదరాబాద్ వెళ్లే రోడ్డు పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ హెూమ్స్ వెంచర్ ఆదివారం ఘనంగా ప్రారంభించిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి. ఈ ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ భక్కి వెంకటయ్య,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పాల్గొని , ఎలైట్ హెూమ్స్ వెంచర్ బ్రోచర్ ఆవిష్కరించి యాజమాన్యం రాఘవేందర్ రెడ్డి వారి బృందానికి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యాజమాన్యం వారు మాట్లాడుతూ ఎలైట్ హెూమ్స్ డి టి సి పి ఫైనల్ అప్రూవ్డ్ లే అవుట్ ప్రారంభించడం జరిగిందని అన్నిరకాల సౌకర్యాలతో నూతన గృహాలు నిర్మాణానికి అనుకూల ప్రాంతం అని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ, పరిసర ప్రాంత, తెలంగాణ, ఆంధ్ర ప్రాంత ప్రజలకు సువర్ణ అవకాశం అని, పెట్టుబడికి అనుకూల ప్రాంతం అని అన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గాప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి,రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి, అత్తెల్లి శ్రీనివాస్, కొమరవెల్లి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.


# మేడిపల్లి నూతన కమిటీని సన్మానించిన తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



మేడిపల్లి,జూన్22(నగరనిజం):ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య జర్నలిస్టులు అనుసంధాన కర్తలుగా నిలుస్తారని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన నివాసంలో మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం తోటకూర వజ్రేష్ యాదవ్,బోడుప్పల్ నగర మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ లను మర్యాదపూర్వకంగా కలవగా మాజీ అధ్యక్షుడు కల్కూరి ఎల్లయ్య,మాజీ కోశాధికారి ననుబోతు రాము యాదవ్,నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చిర్ర శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శివడ్డేమాన్ సుందర్,కోశాధికారి మరాటి మల్లేష్ లను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ... ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టులపాత్రవెలకట్టలేనిదనికొనియాడారు.ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో విలేకరుల పాత్ర ఎంతో కీలకమన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రిపోర్టర్ల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎస్ సాగర్ రెడ్డి,శేరి కరుణాకర్ రెడ్డి,రావు నాగిరెడ్డి,చింత రమేష్,మరాటిమత్స్యగిరి,చిన్నం మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్ కూతురి వివాహ వేడుకల్లో పాల్గొన్న కార్యక్రమం

**• ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేతి రెడ్డి వెంకటరామిరెడ్డి**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్,22,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని వైష్ణవి గార్డెన్లో నిర్వహించిన ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్ కూతురి వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేతిరెడ్డి వెంకటరామిరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మామిండ్ల శ్రీనివాస్ గౌడ్, చేతి రెడ్డి నారాయణ రెడ్డి, మామిండ్ల సురేష్ గౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# పజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్ కూతురి వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రజ్ఞాపూర్ నాయకులు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, జూన్,22,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని వైష్ణవి గార్డెన్లో నిర్వహించిన ప్రజ్ఞాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి షరీఫ్ కూతురి వివాహ వేడుకల్లో ప్రజ్ఞాపూర్ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గజ్వేల్ నర్సింలు, ఏపీఎం లస్కర్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నా యాదవ్, బుజ్జి ,శ్రీనివాసరావు ,యాదగిరి గౌడ్ , తాజా మాజీ సర్పంచ్ లక్ష్మణ్ , బి ఆర్ ఎస్ పార్టీ గజ్వేల్ టౌన్ ఉపాధ్యక్షులు సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు

# తాండూర్ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమం



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 22::::వికారాబాద్ జిల్లా తాండూర్ మున్సిపల్ పరిధిలోని పాత తాండూర్ తెలుగు గడ్డ ప్రాంతంలో బిజెపి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ఏ ఏ పథకాలు, కార్యక్రమాలు నిర్వహించడ జరిగిందనే విషయాన్ని స్థానిక ప్రజలకు తాండూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు నాగారం మల్లేశం, కార్యదర్శి బంటారం భద్రేశ్వర్ వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, పట్టణ ఉపాధ్యక్షులు మంతటి రాజు, స్థానిక బూత్ అధ్యక్షులు 169, 170, 171, 172. అధ్యక్షులు వన్నాడి శ్రీకాంత్, కటిక ఉద్యయకిరణ్, ఎర్రం అనిల్, అల్లాపురం రాజు, యువ నాయకులు గడుగు రవి, గొల్ల శ్రవణ్, జంగం నర్సిమ, నరేష్, టపాలి నర్సిమా, పల్లె నరేందర్,పలువురు బిజెపి కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ యుద్ధ ప్రభావంతో శంషాబాద్‌లో నిలిచిపోయిన బ్రిటీష్ ఎయిర్ వేస్ విమానం

హైదరాబాద్ నుండి ఇరాన్ మీదుగా లండన్ వెళ్లాల్సిన విమానం

విమానంలో 263 మంది ప్రయాణికులు



రాజేంద్రనగర్, జూన్ 22(నగరనిజం ప్రతినిధి):ఇరాన్ –ఇజ్రాయిల్ దేశాల మధ్యన కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో యుద్ధ ప్రభావం అంతర్జాతీయ విమానాలపై పడుతోంది. యుద్ధం తీవ్ర రూపం దాల్చడంతో ఇరాన్ గగనతలాన్ని మూసేసింది. దీంతో హైదరాబాద్ నుండి ఇరాన్ మీదుగా లండన్ వెళ్లాల్సిన బ్రిటిష్ ఎయిర్ వేస్ విమానం శంషాబాద్ విమానాశ్రయంలో నిలిచిపోయింది. దీతో 263 మంది ప్రయాణికులు తెల్లవారుజాము నుండి మధ్యాహ్నం వరకు విమానం లోనే పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఈ ఘటన ఆదివారం నాడు చోటుచేసుకుంది. ఆదివారం నాడు 263 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుండి లండన్ బయలుదేరెందుకు సిద్ధమయింది బ్రిటిష్ ఎయిర్వేస్ విమానం. ఈ మేరకు బోర్డింగ్ పూర్తి కావడంతో విమానం టేకాఫ్ కు సిద్ధమైంది. అయితే ఇరాన్ –ఇజ్రాయిల్ మధ్యన కొనసాగుతున్న యుద్ధం తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో ఆదివారంనాడు గగనతలాన్ని మూసి వేస్తున్నట్లు ప్రకటించింది ఇరాన్. దీంతో హైదరాబాద్ నుండి బయలు దేరాల్సిన బ్రిటిష్ ఎయిర్ వేస్ విమానాన్ని శంషాబాద్ విమానాశ్రయంలో నిలిపివేశారు. దీంతో లండన్ వెళ్లడానికి ఆదివారం తెల్లవారుజామున శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన ప్రయాణికులు... మధ్యాహ్నం వరకు కూడా విమానంలోనే పడిగాపులు కావాల్సి వచ్చింది. అయితే మధ్యాహ్నం ప్రత్యామ్నాయ మార్గంలో విమానాన్ని లండన్ కు మళ్లించారు.

# మాచి దేవ ప్రతిభావంతులు

- అన్ని రంగాల్లో రాణించాలి - హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద
- మాచి దేవ మేధావుల ఫోరం కన్వీనర్ డాక్టర్ రామరాజు ఆధ్వర్యంలో అశోక హెూటల్ వేదికగా మాచి దేవ
- మేధావుల ఫోరం సదస్సు
- ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద
- వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఘనంగా సన్మానం నిర్వహించిన ఫోరం ప్రతినిధులు






రాజేంద్రనగర్, జూన్ 22(నగరనిజం ప్రతినిధి):జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో మాచిదేవ సంఘ సభ్యులు రాణించాల్సిన అవసరం ఉందని హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద పిలుపునిచ్చారు. ఇప్పటికే విద్యా, వైద్యం, న్యాయ వ్యవస్థతోపాటు పోలీసు వ్యవస్థలో మాచిదేవ సంఘ సభ్యులు రాణిస్తుండడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఆదివారం నాడు హైదరాబాద్ లోని అశోక హెూటల్ వేదికగా లిమ్స్ ఆసుపత్రుల అధినేత, మాచి దేవ మేధావుల ఫోరం సంస్థ కన్వీనర్ డాక్టర్ రామరాజ్ సౌజన్యంతో మాచి దేవ మేధావుల ఫోరం సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి మాట్లాడిన హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద.... రాష్ట్రం తో పాటు దేశ ప్రగతిలో మాచి దేవ సంఘం సభ్యుల పాత్ర ఎంతో ఉందని గుర్తు చేశారు.

### లిమ్స్ ఆసుపత్రుల సేవలు ప్రశంసనీయం - హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద

మరోవైపు మాచి దేవ సంఘ సభ్యులు, ఫోరం కన్వీనర్, లిమ్స్ ఆసుపత్రిలో అధినేత డాక్టర్ రామరాజ్ సారథ్యంలో వైద్యరంగంలో విశిష్టమైన పాత్ర పోషిస్తున్నారు న్యాయమూర్తి సూరేపల్లి నంద కొనియాడారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం డాక్టర్ రామరాజు సారథ్యంలోని లిమ్స్ ఆసుపత్రుల వైద్యుల బృందం ప్రజలకు వైద్య సేవలు అందించిన తీరు అద్భుతం అని ప్రశంసించారు. మరోవైపు వైద్యం సామాన్యుడికి అందరి ద్రాక్షగా మారిన తరుణంలో నిరుపేద ప్రజలకు తక్కువ ఖర్చుతో డాక్టర్ రామరాజు సారథ్యంలోని వైద్యుల బృందం వైద్య సేవలు అందిస్తున్న తీరు అందరికీ ఆదర్శనీయమన్నారు.

### • మాచి దేవ సంఘం లోని ప్రతిభావంతులను ప్రోత్సహిస్తాం - డాక్టర్ రామరాజ్

వివిధ రంగాల్లో రాణిస్తున్న మాచి దేవ సంఘం లోని సభ్యులకు తమ వంతు సహకారం అందిస్తామని లిమ్స్ ఆసుపత్రిల అధినేత, మాచి దేవ మేధావుల ఫోరం కన్వీనర్ డాక్టర్ రామరాజ్ ప్రకటించారు. విద్యా, వైద్యం సహా న్యాయ, పోలీసు, రాజకీయ రంగాల్లో సైతం సంఘ సభ్యులు రాణిస్తుండడం అభినందనీయమన్నారు. మరోవైపు క్రీడలతోపాటు సినీ రంగంలో సైతం మాచి దేవ సంఘం సభ్యులు రాణిస్తున్న తీరు అందరికీ ఆదర్శనీయమని డాక్టర్ రామరాజ్ ప్రశంసించారు. లిమ్స్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో ఎందరో నిరుపేదలకు తక్కువ ధరకే వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ రామరాజు ప్రకటించారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో సైతం పేద ప్రజలకు వైద్య సేవలు అందించి ప్రాణాలు పోయడం జరిగిందని ఆయన వివరించారు. పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం తమకు దక్కినందుకు ఆనందంగా ఉందని డాక్టర్ రామరాజు ప్రకటించారు.

### • మాచి దేవ ప్రతిభావంతులకు పురస్కారాలు

ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మాచి దేవ సంఘ సభ్యులకు ఫోరం ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ మేరకు ముఖ్య అతిథి హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద చేతుల మీదుగా పురస్కారాలు అందజేశారు. ఈ మేరకు 2025 లో ఏషియన్ గేమ్స్ అథ్లెటిక్స్ లో గోల్డ్ మెడల్ తో సత్తా చాటిన నందిని అగసర, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇండియన్ అథ్లెటిక్స్ కోచ్ బి రమేష్, పర్వతారోహకుడు అఖిల్ రాచమల్ల, సినీ గేయ రచయిత మౌనశ్రీ మల్లిక్, డాక్టర్ సి రాజా, గంగాధరి విక్రం, రాచకొండ డిసిపి వి.అరవింద్ బాబు, హైకోర్టు న్యాయమూర్తులు నర్సింగరావు నందికొండ, సూరేపల్లి నంద, లిమ్స్ ఆస్పత్రుల అధినేత డాక్టర్ రామరాజు తదితర ప్రతిభావంతులకు పురస్కారాలు అందజేశారు.







# శ్రీ రత్న క్లినిక్స్, రైట్ నక్షత్ర హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్









మనసురాబాద్/ నగర నిజం: మనసురాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన ఉన్నటువంటి శ్రీ రత్న క్లినిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి. శ్రీశైలం యాదవ్, రైట్ నక్షత్ర హాస్పిటల్ టీం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నాడు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ మాజీ డివిజన్ ప్రెసిడెంట్ పోచబోయిన జగదీష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కడి రఘువీరారెడ్డి, జెఎం గ్రూప్ సిఎండి జక్కుల మల్లేష్ యాదవ్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని, ఏర్పాటుచేసిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరు ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన ముఖ్య అతిథులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ క్యాంపులో డాక్టర్ కన్సల్టేషన్ షుగర్ పరీక్ష రక్తపోటు చెకప్, ఎత్తు, బరువు చెకప్ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ క్యాంపులో దాదాపుగా 150 మందికి పైగా హెల్త్ చెకప్ చేసుకున్నారని అన్నారు. ఇలాంటి క్యాంపులను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైట్ నక్షత్ర టీం డాక్టర్ నితిన్, డాక్టర్ మెహనా, ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్, వెంకట్, కేశవ్, ఉష పాల్గొన్నారు.

# త్యాగరాయ నగర్ లోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో ఘనంగా శ్రీవారి ఊరేగింపు







నాగోల్ / నగర నిజం : నాగోల్ డివిజన్ పరిధి త్యాగరాయ నగర్ లోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాస్థానం లో శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ విరుపాక్ష విద్యారణ్య స్వాముల వారి ఆధ్వర్యంలో కాలనీవాసుల సహకారంతో నిర్వహిస్తున్నటువంటి 28వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 4వ రోజు ఆదివారం నాడు శ్రీవారి ఊరేగింపు బ్యాండ్ మేళాలతో కాలనీ పురవీధుల్లో కనుల పండుగగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ చివరి రోజు 23వ తేదీన సోమవారం నాడు విశేషమైన పూజలు ఉంటాయని అన్నారు. కావున భక్తులు కాలనీ వాసులు, ఇతర కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు.

# ప్రాణం తీసిన ఫోటో షూట్

## కొత్వాల్ గూడ క్వారీ గుంతలో యువకుడి మృతి
## యువకుడు బోరబండ ప్రాంతానికి చెందిన మీర్జా షోయబ్ బేగ్








రాజేంద్రనగర్, జూన్ 22(నగరనిజం ప్రతినిధి):క్వారీ నీటి కొలను లో ఫోటో షూట్ సరదా ఓ యువకుడి ప్రాణం తీసింది. సరదాగా ఫోటోషూట్ కోసం స్నేహితులతో కలిసి వారి గుంత వద్దకు వెళ్లిన ఓ యువకుడు నీటిలో పడి దుర్మరణం చెందాడు. మృతుడు హైదరాబాద్ లోని బోరబండ ప్రాంతానికి చెందిన మీర్జా షోయబ్ బేగ్ (17) గా పోలీసులు గుర్తించారు. తీవ్ర విషాదాన్ని నింపిన ఈ ఘటన శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ క్వారీ వద్ద ఆదివారం నాడు చేస్తుంది. ఆర్జీఐఏ ఇన్స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం ఈ ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాదులోని బోరబండ ప్రాంతానికి చెందిన మృతుడు మీర్జా షోయబ్ బేగ్ ఆదివారం కావడంతో తన స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడడానికి హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్ ప్రాంతానికి వచ్చారు. ఈ మేరకు క్రికెట్ ఆడిన అనంతరం ఫోటో షూట్ కోసమని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ క్వారీ వద్దకు చేరుకున్నారు. ఈ క్వారీ నీటి గుంతలు సినిమా షూటింగ్ స్పాట్ కావడంతో యువత సరదా కోసం వచ్చి ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో ఫోటోషూట్ కోసం క్వారీ నీటి కొలను లోకి దిగిన మీర్జా షోయబ్ బేగ్ (17) ఈత రాకపోవడంతో నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. దీంతో కోటీ స్నేహితులు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి చేరుకున్న శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులు... గజ గజ ఈతగాళ్లను రంగంలోకి దింపి యువకుడు మృతదేహాన్ని వెలికి తీయించారు.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలరాజు ప్రకటించారు.

### కొత్వాల్ గూడ క్వారీ నీటి కొలను లోకి అనుమతి లేదు – సీఐ బాలరాజు

కొత్వాల్ గూడ క్వారీ నీటికొలను లో యువకులు ఈతకు వెళ్లడానికి ఎలాంటి అనుమతులు లేవని సీఐ బాలరాజు తెలిపారు. లోతైన క్వారీ గుంతలు కావడంతో ప్రమాదకరంగా ఉంటాయని చెప్పారు. చాలామంది యువత గూగుల్ లో సెర్చ్ చేసుకొని సరదా కోసం ఇక్కడికి వచ్చి ప్రాణాలు తీసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో చాలామంది యువకులు ఇదే తరహాలో ఈత కోసం కొత్వాల్ గూడ క్వారీ లోకి దిగి ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో నిషేధాజ్ఞలు విధించినట్లు సీఐ బాలరాజు తెలిపారు. అయితే యువత నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తూ ఫోటో షూట్, సెల్ఫీల సరదా కోసం విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించి ఎవరైనా కొత్వాల్ గూడ క్వారీ నీటికొలను లోకి దిగితే చట్టరీత్యా చర్యలు తప్పవని సిఐ బాలరాజు తీవ్రంగా హెచ్చరించారు.

NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE